





# ప్రజాప్రశ్న


తెలుగు దినపత్రిక



తిరుపతి
నెల్లూరు



ఆదివారం ఏప్రిల్ 21 2024 పే 6

## పేదరికంలేని ఆంధ్రప్రదేశ్ నిర్మాణమే...

# జీవితాశయం

## ఆడబిడ్డలను ప్రపంచంలోనే శక్తివంతులుగా చేసే బాధ్యత నాది..

- జగన్ పాలనలో ఎక్కడ చూసినా.. కుంభకోణాలే
- తొలి సంతకం మెగా డీఎస్సీ పైనే
- సీఎం పదవి నాకు బాధ్యత..
- జగన్ దోపిడీకి లైసెన్స్ రాష్ట్రంలో మద్యం, సిలికా, ఖనిజ దోపిడీ మాఫియా
- జగన్ నకిలీ నవరత్నాలు.. మావి సూపర్ సిక్స్
- జగన్‌పై బాబు ఫైర్
- తెలుగుజాతి నెంబర్ వన్ గా నిలపాలన్నది నా లక్ష్యం
- టీడీపీ హయాంలోని విద్యుత్ చార్జీలు చూడండి..
- వైసీపీ హయాంలో విద్యుత్ చార్జీలను చూడండి...
- జగన్ పాలనలో కుంభకోణాలు తప్పఏమీ లేదు
- జగన్ ' పాలనలో ఎక్కడి చూసినా..,అవినీతి ,అక్రమాలు

**అందరిని మోసం చేసి ఒక్కడే ఎదగాలను వ్యక్తి జగన్..**

సీఎం జగన్ కు అధికారం నెత్తినెక్కి.. అహంకారంతో విర్రవీగుతున్నారని.. దోపిడీ, విధ్వంసంతో ప్రజల జీవితాల్ని నాశనం చేస్తున్నారని తెదేపా అధినేత చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. శనివారం గూడూరు పట్టణంలోని సిఆర్ రెడ్డి కళ్యాణ మండపంలో నిర్వహించిన 'ప్రజాగళం' బహిరంగసభలో ఆయన మాట్లాడారు.మహిళలతో చంద్రబాబు ముఖాముఖి నిర్వహించారు.

2

తిరుపతి బ్యూరో (ప్రశ్న న్యూస్)



పీడీఎఫ్ కోసం ఈ ఫోన్ నంబర్‌కు సంప్రదించండి : 9866858655

ప్రజాప్రశ్న
ఆదివారం 21 ఏప్రిల్ 2024





# పేదరికంలేని ఆంధ్రప్రదేశ్ నిర్మాణమే.. జీవితాశయం

**తిరుపతి బ్యూరో (ప్రశ్న న్యూస్) :** ఎంపీ అభ్యర్థిగా వెలగపల్లి వరప్రసాదరావును, తెలుగుదేశం పార్టీ తరఫున ఎమ్మెల్యేగా డాక్టర్ పాశిం సునీల్ కుమార్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు.అన్ని వ్యవస్థల్ని, అన్ని రంగాల్ని జగన్ మోహన్ రెడ్డి సర్వనాశనం చేశారని దుయ్యబట్టారు. ప్రజలందరూ తన బానిసలుగా ఉండాలన్నది ఆయన మనస్తత్వమని విమర్శించారు. 'ఆయన ఒక్కరి దగ్గరే డబ్బులు ఉండాలి.. మిగిలిన అందరూ ఆయనకు ఊడిగం చేయాలి.. ఆయనది లెక్కలేని మనస్తత్వం. పెత్తందారీ స్వభావం. అయిదేళ్ల జగన్ రెడ్డిది ఆటవిక పాలన, జగన్మోహన్ రెడ్డి వైకాపా నాయకులు మాత్రమే బాగుపడ్డారు అని ఆయన అన్నారు.

– జగన్ విధ్వంసానికి బ్రాండ్ అంబాసిడర్.

ఇలాంటి వ్యక్తిని ప్రజలు భరించే పరిస్థితుల్లో లేరు. నిన్నటివరకు పరదాలు కట్టుకుని తిరిగిన వ్యక్తి మళ్లీ మీ నెత్తిన చేయిపెట్టడానికి రోడ్డు మీదికి వచ్చారు. జాగ్రత్తగా ఉండండి.' అని చంద్రబాబు అన్నారు. ఆడపిల్లలను చదివించి నైపుణ్యం పెంచితే ప్రపంచాన్ని శాసించేస్థాయికి ఎదుగుతారని తెదేపా అధినేత చంద్రబాబు అన్నారు. సంపద సృష్టించడం తెలిసిన పార్టీ తెదేపా అని పేర్కొన్నారు. గూడూరులో మహిళలతో చంద్రబాబు ముఖాముఖి నిర్వహించారు.

## మహిళలు వారి కుటుంబాలకు ఆర్థిక మంత్రిలా ఉండేలా చేసింది తెలుగుదేశం పార్టీ

డ్వాక్రా గ్రూపులు పెట్టించి ఆర్థికంగా ముందుకు తీసుకెళ్లామని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అన్నారు. మహిళలతో చంద్రబాబు ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా అధినేత మాట్లాడుతూ.. మహిళలకు 33 శాతం విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్ ఇచ్చామన్నారు. ఇవాళ ఆడపిల్లలకే ఎదురు కట్నం ఇచ్చే పరిస్థితి తెచ్చామని.. మగబిడ్డల కంటే ఆడబిడ్డలే ఎక్కువ జీతాం ఎదురు కట్నం ఇచ్చే పరిస్థితి తెచ్చామని.. మగబిడ్డల కంటే ఆడబిడ్డలే ఎక్కువ జీతాలు తీసుకుంటున్నారన్నారు. మహిళలు వారి కుటుంబాలకు ఆర్థిక మంత్రిలా ఉండేలా చేశానని... డ్వాక్రా గ్రూపులు పెట్టించి ఆర్థికంగా ముందుకు తీసుకెళ్లామని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అన్నారు. దీపం పథకం పెట్టి అందరికీ వంట గ్యాసు ఇచ్చామని తెలిపారు. ఆడబిడ్డల ఆత్మగౌరవం కాపాడాలని మరుగుదొడ్లు కట్టించామని గుర్తుచేశారు. సమాజంలో మగ, ఆడ అనే తేడా లేదని.. మగవాళ్లకి లెఫ్ట్ బ్రెయిన్ పనిచేస్తే... ఆడబిడ్డలకి రైట్ బ్రెయిన్ పనిచేస్తుందని చెప్పారు.ఆడబిడ్డలకు తెలుగుదేశం పార్టీ పుట్టిల్లు అని పేర్కొన్నారు. 2029 ఎన్నికల్లో దేశమంతా ఒకేసారి ఎన్నికలు జరుగుతాయని.. ఎన్డీఏ మహిళలకు 33శాతం రిజర్వేషన్ ఇవ్వబోతుందని హామీ ఇచ్చారు. ఆడబిడ్డలని ప్రపంచంలోనే శక్తివంతులుగా చేసే బాధ్యత తనది అని స్పష్టం చేశారు. జగన్ పొట్టనిండా అబద్దాలే అని... నోటి నిండా అబద్దాలే అని విరుచుక్నుపడ్డారు. జనానికి ఇచ్చిన దానికంటే దోచేది ఎక్కువ అని ఆరోపించార్ణు

## బటన్ నొక్కి బొక్కింది ఎంత జగన్..?

బటన్ నొక్కి బొక్కింది ఎంత? దొబ్బేసింది ఎంత? జగన్ ఓ అసమర్ధుడు అంటూ వ్యాఖ్యలు చేశారు. కొండలని మాయం చేశారని... ఖనిజ సంపదనీ దోచేశారని ఆరోపించారు.ప్రపంచంలో తెలుగు జాతి నంబర్ వన్ గా ఉండాలన్నదే నా కోరిక. అందరినీ మోసం చేసి ఒక్కడే ఉండాలనుకునే వ్యక్తి జగన్.

–రాష్ట్రంలో జగన్ పాలనలో ఎక్కడ చూసినా.. కుంభకోణాలే. సృష్టించిన సంపదను పేదవారికి ఇవ్వకుండా దోచుకుంటున్నారు. రాష్ట్రంలో పేదరికాన్ని సున్నా చేయడమే నా జీవిత ఆశయం. మహిళల్లో చాలా చైతన్యం ఉంది. మహిళా సంఘాలకు సున్నా వడ్డీ రుణాలు ఇచ్చాం. వారికి విద్యా సంస్థలు, ఉద్యోగాల్లో శాతం రిజర్వేషన్లు కల్పించాం. అధికారంలోకి వచ్చాక అందరికీ ఇళ్లు ఇస్తామని.. రెండు సెంట్లు స్థలం ఇచ్చి ఇళ్లు కట్టిస్తానని హామీ ఇచ్చారు. "నేను సీఎం అయిన వెంటనే మెగా డీఎస్సీ ఫైలు మీదే మొదటి సంతకం చేస్తా" అని చెప్పారు. రైతుకూలీలకు ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటు చేస్తామని.. ఏడాదికి ప్రతి రైతు కూలి కుటుంబానికి రూ.20వేలు ఇస్తామని హామీ ఇచ్చారు. దిశ చట్టం ఉందా? కనీసం నిర్భయ చట్టం ద్వారా చర్యలు తీసుకున్న దాఖలాలు లేవని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారం చేపట్టిన తర్వాత గూడూరు ను నెల్లూరు జిల్లాలో కలుపుతామని హామీ ఇచ్చారు.

–గూడూరులో జన్మదినం జరుపుకోవడం నా పూర్వ జన్మ సుకృతం

## గూడూరు లో మీ అందరి ముందు జన్మదిన వేడుకలు జరుపుకోవడం నా పూర్వజన్మసుకృతం...

"మీ అందరి మధ్య జన్మదిన వేడుకలు జరుపుకోవడం నా పూర్వజన్మసుకృతంగా భావిస్తున్నా. ప్రపంచంలోనే తెలుగుజాతి నెంబర్ వన్‌గా ఉండాలనేది నా లక్ష్యం. పేదరికం లేని రాష్ట్రంగా ఏపీని చేయాలనేదే నా జీవిత లక్ష్యం. పేదరికంలేని సమాజాన్ని చూడాలన్నదే నా ఆశయం. జగన్ రెడ్డి కాదు... జ"గన్" రెడ్డి. మద్యం, మద్యం షాపులూ ఆయనవే. భూముల మీద హక్కులూ ఆయనవే. సంపద సృష్టించడం చాలా తేలిక. ఇప్పుడు ఆ సంపదంతా కొందరే దోచుకుంటున్నారు. మహిళలలో బ్రహ్మాండమైన చైతన్యం ఉంది. ఆడబిడ్డలను చదివించాలని ఎన్టీఆర్ భావించారు. పద్మావతి యూనివర్శిటీ ఏర్పాటు చేశారు. ఆస్థిలో సమానహక్కు కల్పించారు. మగవారితో సమానంగా మహిళలూ రాజకీయాల్లో రాణించాలి. చట్టసభల్లో కూడా మహిళలు ఉండాలి" అని చంద్రబాబు పేర్కొన్నారు. చంద్రబాబు జన్మదినం సందర్భంగా తెలుగు యువత ఆధ్వర్యంలో భారీ రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది చంద్రబాబు నాయుడు స్వయంగా రక్తదానం చేస్తున్న యువకులను కలిసి ఈ సందర్భంగా వారిని ప్రోత్సహించడం జరిగింది.

–జగన్ నోరు విప్పితే అబద్దాలే..

జగన్ ఎక్కడ నోరు విప్పినా అబద్ధాలే. సీఎంగా ఉన్న ప్పుడు నేను ఏం చేశానని విమర్శిస్తున్నాడు. నేను అభి వృద్ధి చేసిన డ్వాక్రా సంఘాలే లేకపోతే ఈరోజు ఆడవాళ్లలో ఇంత చైతన్యం వచ్చేది కాదు. ఈయన అసమర్థ ము ఖ్యమంత్రి గూడూరు నుంచి సిలికాన్ పోయింది. స్వర్ణ ముఖి నుంచి ఇసుక పోయింది. ఖనిజ సంపదను కూడా దోచేసిన దుర్మార్గులు. వైసీపీ హయాంలో కుంభకోణం లే ని స్కీమే లేదు. ఇలాంటి సీఎంకు ఏం పేరు పెట్టాలో అర్థం కాదు. జగన్ రూ.10 ఇస్తే వెయ్యి సొంతానికి లాగే స్తాడు. ఆడబిడ్డకు ఆసరా పెన్షన్ అంటాడు. అవేవీ కొత్త వి కాదు. రూ.200 నుంచి రూ.2 వేలకు నేను పెన్షన్ పెంచాను. నాసిరకం మద్యం తాగి జనం జబ్బుల పాల వుతున్నారు. ఎక్కడ చూసినా గంజాయి కనిపిస్తోంది. చిన్న కొట్టులో కూడా అందుబాటులోకి వచ్చేసింది. దిశ చట్టం లేనే లేదు. నిర్భయ చట్టం కిందైనా చర్యలు తీసు కోవడం లేదు. ఒక్కొక్కరిపై రూ.10లక్షల అప్పు పెట్టాడు.ఈ కార్యక్రమంలో గూడూరు తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థులు డాక్టర్ పాశం సునీల్ కుమార్, ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పాశిం సునీల్ కుమార్ సతీమణి పాశిం సంధ్యారాణి, సూళ్లూరుపేట ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ నెలవల విజయశ్రీ , ఎంపీ అభ్యర్థి వెలగపల్లి వరప్రసాదరావు, కొండేటి గంగ ప్రసాద్, మాజీమంత్రి పరసారత్నం, మాజీ ఎంపీ నెలవుల సుబ్రహ్మణ్యం,తిరుపతి జిల్లా టీడీపీ అధ్యక్షులు నరసింహ యాదవ్,మాజీ ఎమ్మెల్యే లు కురుగొండ్ల రామకృష్ణ, వాకాటి నారాయణ రెడ్డి, శీలం కిరణ్ కుమార్, పనబాక కృష్ణయ్య, పురుషోత్తం రెడ్డి,తీగల చంద్రశేఖర్, ఓజిలి మండల అధ్యక్షులు విజయ్ కుమార్ నాయుడు,టీడీపీ జనసేన బీజేపీ మహిళా నాయకులు పాల్గొన్నారు.







ప్రజాప్రశ్న ఆదివారం 21 ఏప్రిల్ 2024

# వర్ధిల్లు..వెయ్యేళ్లు చంద్రన్నా

- మండల అధ్యక్షులు విజయ్ కుమార్ నాయుడు
- దేశం గర్వించ తగిన నాయకుడు చంద్రబాబు నాయుడు
- మండల అధ్యక్షులు విజయ్ కుమార్ నాయుడు
- పండుగలా చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు



**ఓజిలి ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** సృష్టించి చారిత్రక అవసరాలు తీర్చగలిగిన వారు కోటికొక్కరే వుంటారు.అటువంటి వారిలోనారా చంద్రబాబు ఒకరు అని ప్రజాసంక్షేమమే పరమావధిగా అధికారంలో వున్నా,ప్రతిపక్షంలో వున్నా స్థిత ప్రజ్ఞతతో ఒక ప్రత్యేక జీవన సరళి అనుసరిస్తున్న వ్యక్తి చంద్రబాబు నాయుడు అని. సమస్యలను సానుకూలంగా,సవాళ్లని అవకాశాలుగా తీసుకొని అడ్డంకులను ఎదిరించి,అవరోధాలను ఎదుర్కొని ,ఆధునికతని పుణికి పుచ్చుకొని ముందుకు సాగుతున్న నాయకుడు చంద్రబాబు నాయుడు అని మండల అధ్యక్షుడు విజయ్ కుమార్ నాయుడు అన్నారు. మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు ఓజిలి మండలంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు విజయ్ కుమార్ నాయుడు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పండుగల నిర్వహించారు.మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు దేశానికే ఆదర్శమని చంద్రబాబు నాయుడు నిండు నూరేళ్ల ఆయుష్ ఆరోగ్యాలతో ఉండాలని, వచ్చే ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా రాష్ట్రం ఎదుర్కొంటున్న అనేక సమస్యలను చంద్రబాబు నాయుడు మాత్రమే తీర్చగలరని సందర్భంగా తెలిపారు.

మండల అధ్యక్షులు గుజ్జులపూడి విజయ్ కుమార్ నాయుడు అన్నారు.చంద్రబాబు అనుభవజ్ఞుడైన నాయకుడు అంటూ కితాబిచ్చారు. ఆయన ఎప్పుడూ ఏపీ సర్వతోముఖాభివృద్ధికి అంకితమయ్యారు అని. ప్రజల సేవలో ఆయన దీర్ఘాయుష్షుతో, ఆరోగ్యంగా జీవించాలని ప్రార్థిస్తున్నానని ఆయన తెలిపారు. మండల కేంద్రమైన ఓజిలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం నాడు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు 74వ జన్మదిన వేడుకలను మండల కన్వీనర్ గజ్జలపూడి విజయ్ కుమార్ నాయుడు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ముందుగా కార్యాలయంలో ఏర్పాటు చేసిన భారీ కేక్ ను కట్ చేసి, మిఠాయిలను అందరికీ పంచిపెట్టారు. అనంతరం మండల కన్వీనర్ విజయ్ కుమార్ నాయుడు మాట్లాడుతూ అభివృద్ధి ప్రదాత చంద్రబాబు అని.. ఆయన ద్వారానే రాష్ట్ర అభివృద్ధి అని అన్నారు. ఐదేళ్లుగా సీఎం జగన్ రెడ్డి చేతిలో దగాపడ్డ వర్గాలన్నీ చంద్రబాబుకు మద్దతు తెలుపుతున్నాయని తెలిపారు. బాబు గెలిస్తేనే యువతకి జాబు వస్తుందని..రాష్ట్రం వెలిగిపోతుందని చెప్పుకొచ్చారు. సీఎం జగన్ ప్రభుత్వంపై కసి.. చంద్రబాబుపై ప్రేమ ప్రజల్లో స్పష్టంగా కనిపిస్తుందన్నారు. రాష్ట్రంపై మంచి పట్టు కలిగిన వ్యక్తి నారా చంద్రబాబు నాయుడు అని కొనియాడారు. భావితరాలకు పునాదులు వేస్తూ నేటి తరాల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని అభివృద్ధి, ఆర్థిక వనరులే సృష్టికర్తగా ప్రజా ప్రయాణం కొనసాగించడం జరుగుతుందన్నారు. పేదరికం లేని రాష్ట్రంగా తీర్చిదిద్దాలన్నదే చంద్రబాబు నాయుడు జీవిత ఆశయం అని ఆయన పేర్కొన్నారు. వరకట్నం చేస్తాయి నుండి ఆడపిల్లలకు నేడు ఎదురు కట్నం ఇచ్చే పరిస్థితులు వచ్చాయన్నారు. మహిళలకు పెద్దపీట వేస్తున్న ఏకైక ప్రభుత్వం తెలుగుదేశమేనని ఆయన తెలిపారు. దేశానికి వెన్నుముక అయినటువంటి గ్రామాలను తీర్చిదిద్ది విద్యా, వైద్యం, ఆర్థిక స్వలంబనతో ముందుకు కొనసాగేటట్లు పనిచేయడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ రానున్న ఎన్నికల్లో విజన్ కలిగిన నాయకుడు నారా



చంద్రబాబు నాయుడు నీ అత్యధిక మెజారిటీతో గెలిపించి రాష్ట్రానికి బంగారు భవిష్యత్తును పునరావృతం చేయాలని ఆయన ప్రతి ఒక్కరికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కంకణాల సత్య వరప్రసాద్ నాయుడు, తిరుపతి పార్లమెంట్ బీసీ సెల్ కార్యవర్గ సభ్యులు పాడి వెంకటసుబ్బయ్య, మల్లికార్జున్ రెడ్డి ,సతీష్ నాయుడు, నారాయణరెడ్డి, మాజీ మండలకన్వీనర్.ధనంజయరెడ్డి,ఎన్.శ్రీనివాసులు, ఫ్రాంక్లిన్ ,జై చందర్ రెడ్డి, వినోద్, కోటేశ్వరరావు, కార్తీక్ రాజు, సూరి రెడ్డి, రాజేష్, ఓజిలి వెంకటయ్య, వేణు, సుబ్రహ్మణ్యం రాజు, ఖలీల్, అల్లా బక్షు, ఖాదర్ వల్లి భాయ్, మహిళా అధ్యక్షురాలు పవిత్ర రెడ్డి , శ్రీనివాసులు రెడ్డి, ఉదయ్, తెలుగుదేశం కుటుంబ సభ్యులు, అభిమానులు పాల్గొన్నారు.














ప్రజాప్రశ్న
ఆదివారం 21 ఏప్రిల్ 2024

## రోడ్డు ప్రమాదంలో మహిళా కండక్టర్ మృతి



**శ్రీకాళహస్తి ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** శ్రీ కాళహస్తి ఆర్టీసీ డిపోలో కండక్టర్గా విధులు నిర్వహిస్తున్న ముని కుమారి రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. మునికుమారి తన భర్తతో బైక్పై వెళ్తుండగా తిరుపతి జిల్లా పెళ్లకూరు మండలం చెంబేడు క్రాస్ రోడ్డు వద్ద లారీ ట్యాంకర్ ఢీకొంది. ఈ ప్రమాదంలో మునికుమారి అక్కడికక్కడే మృతి చెందగా.. మృతురాలి భర్తకు కాలు విరగడంతో 108 వాహనంలో ఆసుపత్రికి తరలించారు.

## నేలటూరు సచివాలయ వాలంటీర్లు మూకుమ్మడి రాజీనామా

- నరేంద్ర రెడ్డి ఆధ్వర్యంలో మురళి అన్న గెలుపుకు కృషి చేస్తాం
- సచివాలయ వాలంటీర్లు



**గూడూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వ పథకాలు ప్రతి పేదవారికి చేరేందుకు వాలంటరీ వ్యవస్థ ఏర్పాటు చేశారు. ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ నాయకుడు చంద్రబాబు నాయుడు జగన్మోహన్ రెడ్డికి ప్రజల్లో వచ్చే ఆదరణ చూసి అక్కసుతో వాలంటీర్లను తొలగించమని వారికి సంబంధించిన వారితో ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే.ఆ పిర్యాదుకు స్పందించిన ఎన్నికల కమిషన్ సంక్షేమ పథకాలు వాలంటీర్లు అందజేయకూడదని ఆదేశాలు జారీ చేశారు. మాకు ఉపాధి కల్పించిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి మద్దతుగా గూడూరు నియోజకవర్గ వైసీపీ సీనియర్ నాయకులు ఎద్దల నరేంద్ర రెడ్డి ఆధ్వర్యంలో నెల్లటూరు సచివాలయ పరిధిలో వైసిపి నాయకుడు దయాకర్ యాదవ్,సాయి యాదవ్ సహకారంతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మురళీధర్ గెలుపు కోసం తమ వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

## లంచం తీసుకుంటూ ఏసిబికి పట్టుబడ్డ లీగల్ మెట్రాలజీ ఇన్ స్పెక్టర్



**నెల్లూరు బ్యూరో (ప్రశ్న న్యూస్) :** నెల్లూరు జిల్లా లీగల్ మెట్రాలజీ ( తూనికలు, కొలతలు ) శాఖలో ఓ ఇన్ స్పెక్టర్ లంచం తీసుకుంటూ ఏసిబి అధికారులకు రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డాడు. వెంకటసాయి వేయింగ్ సర్వీస్ యజమాని మద్దిశెట్టి వెంకటపతిని ఇన్ స్పెక్టర్ సాయి శ్రీకర్ లంచం డిమాండ్ చేశాడు. దీంతో వెంకటపతి ఏసిబి అధికారులను ఆశ్రయించారు. ఈ క్రమంలో శనివారం మధ్యాహ్నం నెల్లూరు టెక్కేమిట్టలోని లీగల్ మెట్రాలజీ జిల్లా కార్యాలయంలో 38వేలు లంచం తీసుకుంటుండగా ఇన్ స్పెక్టర్ సాయి శ్రీకర్ రెడ్ ఏసిబి అధికారులకు రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డాడు. దీంతో అతన్ని అదుపులోకి తీసుకుని విచారించారు. అలాగే కార్యాలయంలో పలు ఫైళ్లను ఏసిబి అధికారులు తనిఖీ చేసి స్వాధీనం చేసుకున్నారు. సిబ్బందిని విచారించారు. ఈ దాడుల్లో ఏసిబి డిఎస్పీ శిరీష, సిఐలు శ్రీనివాసులు, ఆంజనేయరెడ్డి, విజయకుమార్, సిబ్బంది పాల్గొన్నారు.



# సంక్షేమ ప్రదాతను మరోసారి సీఎంని చేద్దాం





- మురళి అన్నను అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందాం మేరిగ రేవంత్ చక్రవర్తి
- ప్రచారంలో దూసుకెళ్తున్న మేరిగ రేవంత్ చక్రవర్తి
- నాన్నకు మద్దతుగా నియోజవర్గంలో జోరుగా ప్రచారం
- మీ అందరి దీవెనలు జగనన్న ప్రభుత్వానికి అందించండి
- 25వ వార్డులో మేరిగ రేవంత్ చక్రవర్తి ఇంటింట ప్రచారం

**గూడూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** నవరత్నాల రూపకర్త, సంక్షేమ , అభివృద్ధి ప్రదాత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని, చంద్రబాబు పాలన కరువు, అరాచకం, దౌర్జన్యాలు, దోపిడీకి తార్కాణంగా నిలిస్తే.. జగన్ సంక్షేమ పాలనలో అభివృద్ధి దిశగా రాష్ట్రం ఉరకలు వేస్తోందనిగూడూరు వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగా మురళీధర్ ను ప్రజలు ఆశీర్వదించాలని, వారినీ ఆదరించాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసిందని,ప్రతి కుటుంబంలో మేలు జరుగుతుంటేనే మళ్లీ వైస్సార్సీపీ కి పట్టం కట్టాలని, ఎమ్మెల్సీ మేరుగా మురళీధర్ తనయుడు మేరిగ రేవంత్ చక్రవర్తి ప్రజలను కోరారు. రేవంత్ చక్రవర్తి ప్రచారంలో బుల్లెట్ల దూసుకెళు న్నారు. ప్రజలకు ఘన స్వాగతం పలుకుతూ పోల వర్షం కురిపిస్తూ , మంగళ వాయిద్యాలతో కర్పూర హారతులతో ప్రజలు నీరాజనం పలుకుతున్నారు. జగనన్నఆశీస్సులతో గూడూరు నియోజకవర్గం నుంచి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న మేరిగ మురళీధర్ కు మద్దతుగా ఆయన కుమారుడు మేరిగ రేవంత్ చక్రవర్తి నియోజకవర్గంలో ముమ్మరంగా ప్రచారం నిర్వహిస్తూ ప్రజల మద్దతును కోరుతున్నారు. గ్రామాల్లో, పట్టణాల్లో నిర్వహిస్తున్న ప్రచార కార్యక్రమానికి ప్రజలు కూడా ఆయనకు అపూర్వ స్వాగతం పలుకుతూ మా మద్దతు ఎల్లప్పుడూ మురళన్నకే అని తెలియజేస్తున్నారు. శనివారం మున్సిపాలిటీ పరిధిలోని 25వ వార్డులో మేరిగ రేవంత్ చక్రవర్తి పార్టీ నాయకులతో కలిసి ఇంటింట ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ జగనన్న చేసిన సంక్షేమాన్ని ప్రజలకు వివరించారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు అందించారన్నారు. గత పాలనకు, జగనన్న పాలనకు తేడా గుర్తించి, గడప వద్దకే సంక్షేమం కావాలంటే జగన్ మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుందామని కోరారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమాన్ని రెండు కళ్లుగా చేసుకుని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జనరంజక పాలన సాగిస్తున్నారన్నారు. ప్రతి ఇంటికి ఏదో ఒక రూపంలో ప్రభుత్వ పథకాలను నేరుగా అందించిన ఘనత వైస్సార్సీపీకే దక్కుతుందన్నారు.వాలంటీర్ వ్యవస్థ ద్వారా అవినీతి రహితంగా ప్రభుత్వ పథకాలను అందించటం జరిగిందన్నారు. జగనన్న నేతృత్వంలో పారదర్శక పాలనను చూసి చంద్రబాబు నాయుడు ఓర్వలేకపోతున్నారన్నారు. రాష్ట్రంలో జగనన్న అందించిన సంక్షేమ పథకాలు ప్రతి పేదవాడి జీవితాల్లో వెలుగులు నింపాయన్నారు. ప్రజలను మోసగించేందుకు వస్తున్న చంద్రబాబు నాయుడుకు ప్రజలు ఓటుతో బుద్ధి చెబుతారన్నారు. ఎన్ని కూటములతో వచ్చినా ప్రజల అండ ఉన్నంతవరకు జగనన్నని ఏమీ చేయలేరన్నారు. ఏ గ్రామానికి వెళ్లినా సంక్షేమ పథకాలు అందుతు న్నాయని రానున్న ఎన్నికలలో జగనన్నకు తమ ఓటు వేస్తామని ప్రజలు వారి సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారన్నారు.మే 13 న జరగనున్న ఎన్నికల్లో వైసీపీ తరపున పోటీ చేస్తున్న నాన్న మురళీధర్ కు ఫ్యాను గుర్తుపై ఓటు వేసి గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. గిరిజనులకు, బడుగు, బలహీలన వర్గాలకు సీఎం జగన్ చేస్తున్న మేలును ఎన్నడూ మరిచిపోకూడదని, మరిస్తే మనకే ఇబ్బందులు.. కష్టాలు వస్తాయి. ఎస్టీ, ఎస్సీ, మైనార్టీ, బీసీల కోసం జగన్ కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నారు అని ఆయన అన్నారు. రానున్న ఎన్నికల్లో మళ్లీ తెదేపాకు ప్రజలు గుణపాఠం చెప్పాలని జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా చేసుకోవాలని ఇటు గూడూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలంటే వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి వేదిక మురళీధర్ను అత్యధికమైన జాతితో గెలిపించి ఆయన ప్రజలను కోరారు. గూడూరు నియోజకవర్గాన్ని ఎమ్మెల్యే మేరీ గ మురళీధర్ గెలిస్తే గూడూరు నియోజకవర్గాన్ని నంబర్ వన్ గా తీర్చిదిద్దుతారని ప్రజలకు ఏ కష్టం వచ్చినా అందుబాటులో ఉంటారని ప్రజల కోసం అహర్నిశలు శ్రమించే వ్యక్తి ఆలోచించే వ్యక్తి నేరేక మురళీధర ఒక్కరే అని అన్నారు. తెదేపా నాయకుల కలబొలి మాటలు నమ్మి మోసపోవద్దని ఆయన ప్రజలకు తెలియజేశారు.ఆయనతో వైకాపా నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పేదల పక్షపాతి జగనన్నకు తోడుగా నిలవండి

- రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించండి
- వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్
- " ప్రైవేటు విద్యాసంస్థల అసోసియేషన్ ఆత్మీయ సమావేశంలో మేరిగ మురళీధర్
- ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్



**గూడూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** పేదల పక్షపాతి,పేదల సంక్షేమమే లక్ష్యంగా, పేదల అభివృద్ధికి అహర్నిశలు పనిచేస్తున్న సిఎం జగన్మోహన్రెడ్డి పేదల పక్షపాతి అని వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్ అన్నారు.పేదల కోసం అనేక రకాల సంక్షేమ పథకాలనుతీసుకువచ్చి వారి జీవితాల్లో వెలుగులు నింపిన జగనన్నకు ప్రతి ఒక్కరు తోడుగా ఉండాలని స్థానిక సంస్థల ఎమ్మెల్సీ, వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్ తెలిపారు. శనివారం గూడూరు రెండవ పట్టణ పరిధిలోని ఓ ఫంక్షన్ హాల్ నందు ప్రైవేటు విద్యాసంస్థల అసోసియేషన్ ఆత్మీయ సమావేశంలో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్ పాల్గొన్నారు. ముందుగా ముఖ్య అతిథిగా విచ్చేసిన వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్ను అసోసియేషన్ నాయకులు బాలరాజు, బుస్సారెడ్డి శ్రీకాంత్రెడ్డిలు శాలువలతో సన్మానించి సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్ మాట్లాడుతూ మహిళల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టినట్లు తెలిపారు. రానున్న ఎన్నికల్లో వైసీపీ జెండా ఎగురవేసి జగనన్నను సిఎంగా చేసుకోవాలని కోరారు. రాష్ట్రంలో పేదవారికి, పెత్తం దార్లకు జరుగుతున్న ఎన్నికల యుద్ధంలో ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డికి అన్ని వర్గాల ప్రజలు మద్దతుగా ఉండాలని ఆయన తెలిపారు. సంక్షేమం, అభివృద్ధి సమపాళ్లలో అందించిన వైసీపీ ప్రభుత్వానికి మరోసారి అవకాశం కల్పించాలని గూడూరు నియోజకవర్గ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను, ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మద్దిల గురుమూర్తిని ఆశీర్వదించాలని, ఎన్నికల అనంతరం ప్రైవేటు పాఠశాలల్లో ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి ప్రైవేటు ఉపాధ్యాయులకు అండగా నిలుస్తామని ఆయన తెలిపారు.